మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 2.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 177 ‖ వెల (Price) రూ.6.50 | మార్గశిర మాసం ప్రారంభం

సోమవారం, సూర్యోదయం: 6-31, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి పగలు 12-43 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ పగలు 3-45 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-55 నుంచి ఉదయం 9-18 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-27 నుంచి పగలు 1-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-41 నుంచి పగలు 3-25 వరకు. అమృతకాలం: లేదు. జ్యేష్ఠ కార్తె రాత్రి 7-09 గంటలకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## సిరియాలో మళ్లీ సంక్షోభం



- ఇస్లామిక్ రెబల్స్ భీకర దాడులు
- అలెప్పోలో పలు ప్రాంతాలు స్వాధీనం
- బషర్ సేనలకు అండగా నిలిచిన రష్యా
- దాడుల్లో 300 మందికిపైగా హతం

› 10

## అటవీశాఖ ఆపరేషన్ టైగర్





- ఆసిఫాబాద్ జిల్లాలో హడలెత్తిస్తున్న పులి
- వరుస దాడులతో ప్రజల్లో భయంభయం
- 15 గ్రామాల్లో 163సెక్షన్

› 2

# మళ్లీ.. ఆత్మహత్యల తెలంగాణ

## ఏడాదిలోనే సమైక్యపాలన నాటి పరిస్థితులు



- అప్పులపాలైన సాగు.. సర్కారు సాయం అందక ప్రాణాలు తీసుకున్న రైతులు
- ప్రభుత్వ ఆర్డర్లు లేక నేతన్నలకు ఉరికొయ్యలుగా మారుతున్న మగ్గాలు
- ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోయి ఆటోడ్రైవర్ల బలవన్మరణం
- విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నా పట్టని ప్రభుత్వం

ఏడాదిలో పరిస్థితి తారుమారైంది. తెలంగాణ తెర్లమర్లయ్యింది. సమైక్య పాలనలో తెలంగాణపై ఏ పడగ నీడ పడిందో.. ఇప్పుడూ అదే జాడ. బీఆర్ఎస్ పాలనలో దేశానికే అన్నంగిన్నెగా మారిన తెలంగాణలో.. ఇప్పుడు సాగు పడావు పడ్డది. అన్నదాత అంపశయ్యపై ఉన్నాడు. భరోసా లేక నేతన్నలు ఉరితాళ్లను పేనుకుంటున్నారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యల రూట్లో పోతున్నారు. ఆఖరికి మాజీ సర్పంచులూ బిల్లులు రాక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. › 6

ఏడాది బర్బాది

## ఏడాదంతా గుండెకోత

### రాలిన ఆశలు.. కూలిన ఇండ్లు


### సబ్బండవర్ణాలకు మిగిలింది వేదనే



నిరుద్యోగుల నుంచి..
గురుకుల విద్యార్థుల వరకు..
హైడ్రా బాధితుల నుంచి...
ఆటోడ్రైవర్ల వరకు..

› 7

## ప్రజలు బేజార్ పాలన బేకార్



రేవంత్.. నీకు దమ్ముంటే, రైతుల మీద నీకు నిజంగా ప్రేముంటే, నీది నిజమైన ప్రజాపాలనే అయితే సంపూర్ణ రుణమాఫీ చెయ్యి. వరంగల్ డిక్లరేషన్‌ను పూర్తిగా తప్పకుండా అమలు చెయ్యి. అప్పుడు రైతు పండుగ చేసుకో! అప్పుడు నీ పాలన విజయోత్సవాలు జరుపుకో! నీ ఏడాది పాలనంతా పైన పటారం లోన లొటారం. మొత్తం డంబాచారం. ఈ ఏడాది పాలన ఓ పెద్ద ఫెయిల్యూర్ › 6 - హరీశ్‌రావు

- ఏడాది పాలన బిగ్ ఫెయిల్యూర్
- కాంగ్రెస్ పాలనంతా డంబాచారం
- నీది సుపరిపాలనని ప్రజలు చెప్పాలె
- ప్రజలెవరూ చెప్తలేరనే కదా నువ్వు సెల్ఫ్‌డబ్బా కొట్టుకుంటున్నవ్
- సంపద పెంచడం చేతగాక, ప్రజలకు పంచలేక అడ్డదిడ్డంగా వాగుతున్నవ్
- రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు ఆగ్రహం

# సూదిమొనంత.. భూమి కూడా ఇయ్యం!

## మమ్మల్ని సంపినా సరే జాగను ఇడిసిపెట్టం

### తేగేసి చెప్తున్న లగచర్ల గిరిజన కుటుంబాలు



- పచ్చని మా పంటపొలాల జోలికి రావొద్దు
- కావాలంటే కొండారెడ్డిపల్లిలో కారిడార్ వేస్కో
- ముఖ్యమంత్రికి స్పష్టంచేస్తున్న లగచర్ల రైతులు
- సీఎం ప్రకటనతో మళ్లీ తండాల్లో భయం భయం
- రైతుల కోసం ఇప్పటికీ గాలిస్తున్న పోలీసులు
- అర్ధరాత్రి ఎక్కడ దాడి చేస్తారోనని ఆందోళన
- మళ్లీ నిర్మానుష్యంగా మారుతున్న తండాలు

### మా భూములపై మీ పెత్తనమేంది?

తండాలకు పోలీసోళ్లను తోలుతడా? మా భూమి మీద మీ పెత్తనమేంది? మీకెక్కడిది హక్కు? భూమి.. భూమి.. అంటున్నవ్. మా మొగోళ్లను ఇప్పుడిడుస్త, రేపు ఇడుస్త అంటున్నవ్. వాళ్లెవరినన్న సంపిండ్రా? మళ్లా చెప్తున్నం. మమ్మల్ని సంపినా భూములియ్యం సూదిమొనంత జాగ కూడా ఇయ్యం.

- దేవీబాయి, రైతు (పులిచెర్లకుంట తండా)

మహబూబ్‌నగర్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : లగచర్ల తండాల్లో మళ్లీ అలజడి రేగింది. 'కొడంగల్ నియోజకవర్గంలో 3 లక్షల ఎకరాల భూమి ఉన్నది.. అందులో 1300 ఎకరాలు సేకరిస్తే తప్పేంది?' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మళ్లీ ఆ తండాల్లో వణుకు పుట్టిస్తున్నది. 'మాతానే భూములున్నాయా? నీ కొండారెడ్డిపల్లిలో లేవా? కోస్గిలో లేవా? ఇక్కన్నే ఎందుకు? మమ్మల్ని ప్రశాంతంగ బతకనివ్వరా?' అంటూ అమాయక గిరిజనం నిలదీస్తున్నది. 'నీ 20 లక్షలు ఎవనిగ్గావాలె? మమ్మల్ని సంపినా సరే.. సూది మొనంత జాగ కూడా ఇయ్యం' అంటూ తెగేసి చెప్తున్నది. ఫార్మాక్లస్టర్‌కు సేకరించాల్సిన భూసేకరణను ఉపసంహరించుకున్న 48 గంటల్లోనే మళ్లీ ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూ సేకరణ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ లగచర్లతండాల్లో గుబులు రేపింది. ఇప్పటికే భయంతో చాలామంది పారిపోగా లగచర్ల, రోటిబండతండా, పులిచర్లతండాలో కేవలం మహిళలు, ముసలోళ్లు, చిన్నపిల్లలే బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. లగచర్ల ఘటన జరిగి 22 రోజులు గడుస్తున్నా తమ వాళ్ల ఆచూకీ తెలియక విలవిలాడుతున్నారు. మరి › 2వ పేజీలో

## మరో 497 ఎకరాల భూసేకరణ

- రెండ్రోజుల్లో సర్కారు రెండో నోటిఫికేషన్ › 2
- లగచర్లలో మొత్తం 607 ఎకరాల సేకరణ



› 5

## రేవంత్ జాగీరా?

- 20 లక్షలు నేనిస్తా అనడం ఏమిటి?
- తమ ప్రభుత్వం ఇస్తుందని చెప్పాలి
- ఎకరాకు 10 వేల రైతుబంధు ఇవ్వలేని ప్రభుత్వం 35 వేల కోట్ల బోనస్ ఇస్తదా?
- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నిలదీత



బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కొనసాగుతున్నది. ఆదివారం రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలాల్లోని రెసిడెన్షియల్ వసతి గృహాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఆర్ఎస్ ప్రవీణ్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం

# ఆర్ఎస్ ప్రవీణ్‌పై సర్కార్ కేసు

## బీఆర్ఎస్ గురుకుల బాటపై ప్రభుత్వం నిర్బంధకాండ

- పోలీసులకు శేరిగూడ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ ఫిర్యాదు
- తమకు సమాచారం ఇవ్వకుండా క్యాంపస్‌లోకి వచ్చారని ఆరోపణ
- 447 సెక్షన్ కింద కేసు నమోదు
- విద్యార్థుల్ని రెచ్చగొడుతున్నారంటూ సొసైటీ కార్యదర్శి రాజకీయ వ్యాఖ్యలు

హైదరాబాద్/రంగారెడ్డి, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌పై రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో కేసు నమోదైంది. బీఆర్ఎస్ గురుకులాల బాట కార్యక్రమంలో ఆయన శేరిగూడ గురుకుల పాఠశాలలోకి అనుమతి లేకుండా వెళ్లారంటూ ఆ స్కూల్ ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనుమతి లేకుండా సాంఘిక › 3వ పేజీలో

## అన్నదాతల చలో ఢిల్లీ

› 10

- ఈ నెల 6న ఢిల్లీకి పాదయాత్ర
- తక్కిన రాష్ట్రాల్లో అసెంబ్లీకి మార్చ్
- రైతు సంఘాల నేతల ప్రకటన
- అన్నదాతల డిమాండ్లను కేంద్రం పట్టించుకోకపోవడంపై ఆగ్రహం

## వాణిజ్య సిలిండర్‌పై మళ్లీ బాదుడు

- రూ.16.5 వడ్డించిన కేంద్రం › 10
- వరుసగా ఐదో నెలా ధర పెంపు
- 5 నెలల్లో రూ.172 పెరిగిన ధర

## పలు జిల్లాల్లో 'ఫెంగల్' వర్షాలు

- తుఫాను ప్రభావంతో వానలు
- రాష్ట్రంలో స్వల్పంగా పెరిగిన రాత్రి ఉష్ణోగ్రతలు

› 2

# మాఫీ కథ ముగిసింది!

## 2 లక్షలపై రుణమాఫీ ఇక లేనట్టే!

- చివరి విడత పూర్తి చేసినట్టు సీఎం ప్రకటన
- చేయాల్సిన రుణమాఫీ రూ.31వేల కోట్లు మాఫీ చేసింది రూ. 20వేల కోట్లు మాత్రమే
- రుణమాఫీ ఇంతేనని తేల్చేసిన రేవంత్‌రెడ్డి
- బ్యాంకర్ల తప్పిదాలతోనే మాఫీ అంచనా 11 వేల కోట్లు పెరిగిందని చెప్పకొచ్చిన సీఎం
- బడ్జెట్ కేటాయింపుల్లోనూ 5వేల కోట్లు మిగులు

హైదరాబాద్, డిసెంబర్ 1(నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీ కథ ముగిసింది! అంచనాలు తగ్గించి, బ్యాంకులపై నెపం నెట్టిన ప్రభుత్వం లక్షలాది రైతుల బాకీని అలాగే ఉంచింది. తొలుత రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. చివరికి రూ.20 వేల కోట్లతోనే సరిపెట్టింది. చివరి విడత రుణమాఫీ పూర్తి చేసినట్టు ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో రూ.2 లక్షలకుపైగా రుణం కలిగిన రైతుల పరిస్థితి ఏమిటనే చర్చ జరుగుతున్నది. వారికి మొండి చేయి చూపినట్టేననే అభిప్రాయాలు › 6వ పేజీలో

### రుణమాఫీ చేసేసినం.. ఇక భరోసా ఇస్తం

సంక్రాంతి తర్వాత రైతు ఖాతాల్లో జమ చేస్తం: సీఎం

### ప్రభుత్వ ఉద్యోగులకు రైతుభరోసా బంద్

› 6

## మాలల సింహగర్జన



ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన సింహగర్జన సభకు రాష్ట్రం నలుమూలల నుంచి మాలలు పెద్దఎత్తున తరలివచ్చారు. పార్టీలకు అతీతంగా నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. కులవివక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎస్సీలను విభజించేలా ఉన్నదని పేర్కొన్నారు. ఆ తీర్పుతో రిజర్వేషన్లు రద్దయ్యే ప్రమాదముందని వారు ఆందోళన వ్యక్తంచేశారు. తమ పోరాటాన్ని ఢిల్లీ వరకు తీసుకెళ్తామని ప్రకటించారు. › 5

## కృష్ణాబోర్డు చోద్యం.. రాష్ట్ర సర్కారు మౌనం

# శ్రీశైలం ఖాళీ



### నెలలోనే 93 టీఎంసీల నీటి మళ్లింపు

- ప్రస్తుతం ఉన్నది 122 టీఎంసీలే..
- యాసంగి, తాగునీటికి మళ్లీ కటకటే?
- పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ నీటి మళ్లింపు
- ఈ ఏడాది 190 టీఎంసీలకుపైగా తరలింపు
- సాగర్ కుడికాలువతో రోజూ 9వేల క్యూసెక్కులు
- లేఖలతో చేతులు దులుపుకొన్న కృష్ణాబోర్డు
- రేవంత్ సర్కారు తీరుపై రైతుల మండిపాటు

ప్రాజెక్టులు అలాగే ఉన్నా, చాపకింద నీరులా నీళ్లు తరలిపోతున్నయ్. గుట్టుచప్పుడు కాకుండా పొరుగు రాష్ట్రం నీటిని మళ్లించుకుపోతున్నా రాష్ట్రప్రభుత్వం నిద్ర వీడటం లేదు. గత వేసవిలో ఎదురైన నీటి కష్టాల నుంచి రేవంత్ సర్కారు పాఠాలు నేర్వడం లేదు. ఫలితంగా నెలరోజుల్లోనే శ్రీశైలం నుంచి 93 టీఎంసీలు తరలిపోయాయి. మళ్లీ మనకు సాగు, తాగునీటి కటకట తప్పకపోవచ్చు.

హైదరాబాద్, డిసెంబర్ 1 (నమస్తే తెలంగాణ): గత ఎండాకాలం అనుభవాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం పాఠాలు నేర్చుకోకపోవడంతో అప్పుడే శ్రీశైలం రిజర్వాయర్ ఖాళీ అయింది. నెల రోజుల్లోనే దాదాపు 93 టీఎంసీలు తరిగిపోయాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా బేసిన్ అవతలి ప్రాంతాలకు నిరంతరాయంగా నీటిని తరలిస్తుండటమే ఇందుకు కారణం. దిగువన నాగార్జునసాగర్‌లోనూ అదే దుస్థితి కనిపిస్తున్నది. వెరసి ఈ యాసంగి సీజన్‌లో మళ్లీ నీటి కష్టాలు తలెత్తే ప్రమాదం పొంచిఉన్నది. ఇంత జరుగుతున్నా › 2వ పేజీలో

# ఏడుగురు నక్సల్స్ ఎన్‌కౌంటర్



- ములుగు జిల్లా చెల్పాక అడవుల్లో కాల్పుల మోత
- మృతుల్లో మావోయిస్టు కీలక నేత సహా ఏడుగురు
- పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒక్కరోజుముందు కాల్పులు
- నలుగురు మృతుల గుర్తింపు: ములుగు ఎస్పీ శబరీశ్
- విషప్రయోగంతో మట్టుబెట్టారు: పౌరహక్కుల నేతలు
- ప్రజాపాలన అంటూ 16 మందిని పొట్టనబెట్టుకున్నరు
- కాంగ్రెస్‌వి అన్నీ బీజేపీ విధానాలే : మావోయిస్టు పార్టీ

### ఏడాది విజయోత్సవాల్లో ఎన్‌కౌంటరా?

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అశాంతి: హరీశ్‌రావు › 6


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
| --- | --- | --- |
| ₹ 84 | 90 | 162 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 112 | 185 |

Conditions Apply. Issued in the interest of consumers